# నేనెందుకు వ్రాస్తున్నాను

—టి. సుబ్రమణ్యం

నేనీ మాత్రం కథలు వ్రాస్తూ, నా కథలు అచ్చుఅయిన పత్రికలు కాస్త పరిచయం వున్నవారికి చూపిస్తే నన్నదోలా చూస్తారు, నా కథలు చదివిన తర్వాత వాళ్ళ చూపులనుబట్టి నేను గాఢంగా ఆలోచిస్తే నావి కాపీచేయబడిన రచనలేమో! ఇంత మాత్రానికే విర్రవీగి పోతున్నానన్నట్టువుంది వాళ్ల దోరణిబట్టిచూస్తే. కాని వొకరి పొగడ్తలుకాని ఒపీనియన్లుగాని, నాకే మాత్రంనచ్చవు నేను రచయిత కావాలని ఉబలాట పడుతున్నానంటే, అది నాకుమాత్రం తెలుసు. నా ఉబలాటానికి నా సంబంధమున్నది, నాకు గుండెకుదెబ్బతగిలింది. దెబ్బ తలిగినగుండె నుండికానీ. జీవితంబాగా జీర్ణించుకొన్నా యే కొద్దిమందే మాత్రం. పది మంది కంట పడుతుంటారు యేదోటక కళానిధిపేరు పెట్టుకొని, కథలు యే నారదో శ్రీనాదో ఎందుకు వ్రాయకూడదు? వ్రాయలేరు బాధలు పూర్తిగా భరించినవాడుగానీ, జీవితంలో దేనితోనైనా పోరాడి వోడిపోయిన వాడుగానీ, రచయత కాలేడు? అలా కాక మరో విధంగా రచయిత అయినా కూడ తను జీవితంలో చేరుకోవల్సిన గమ్యానికి మాత్రం చేరుకోలేడు అదంతా పునాదిలేక కట్టినఇల్లు అవుతుంది,

నేను షుమారు పది సం॥ల నుండీ కథలు వ్రాయను ప్రారంభించాను కాని 'కథ' అంటే ఏమిటి? అని నామటుకు నాకు తెలిసేదికాదు అయిదు సంవత్సరాల తర్వాతవరకుకూడ ప్రతి కథకు ఆర్ (R) అని ఎర్రని సిరాతో బహుమతిగా పంపిన నా కథలన్నీ కట్టలుకట్టలుగా తిరిగి వొచ్చేవి ఎన్నో రోజులు ఆలోచించి వ్రాస్తూ వొచ్చిన నాకథ ఎందుకు తిరిగి వొచ్చేస్తోందో కారణంమాత్రం నాకుతెలిసేది చాలా కష్టంగా ఉండేది ఏరాత్రి వొంటిగంటకో రెంటికో పడుకునేవాణ్ణి. పిచ్చి పిచ్చిగా వ్రాసుకొని తెల్లవారగాన ఆఫీసులో నావి నిద్రలేనికళ్ళని సులభంగా గుర్తుపట్టేయవచ్చు. అనుభవమున్న వాళ్ళయితే కాస్త పేరున్న రచయతుల దగ్గరకు నా కథలుతీసికెళ్ళి చూపెడ్తే ఇక వందకథలు వరకు చదివి తిరిగి కథలు వ్రాయను ప్రారంభించు తప్పక నీకథల్లో అప్పుడు మెరుగు కనపడవచ్చు! ముఖ్యంగా చెప్పాలంటే నీ కథల్లో టెక్నికల్ లేదని ఖచ్చితంగా చెప్పేవారు పాలిపోయిన ముఖంతో యింటికి వొచ్చేవాణ్ణి "ఛీ! ఛీ!" మనం జీవితంలో ఉపయోగంలేని మనిషి అని నేననుకునే వాణ్ణి? టెక్నిక్ అంటే ఏమిటో, నా మెద నాకు తెలిసేది కాదు అలాటప్పుడు, నాకెలావొస్తోంది ఇంగ్లీషు ఊతపదాలు ఇలాకాలం. రోజులుగా నెలలుగా. సంవత్సరాలుగా గడిచిపోతూనే వుంది

నేను ఉద్యోగంలో చేరి సం॥ రోజులు కావొస్తున్న రోజులవి. ఆరోజు మా తండ్రికి, నాకు మధ్య పేచీలు వచ్చి వొకరికొకరికి మాటల్లేవు నేను ఆఫీసునుండి యింటికి వచ్చిన గంట తర్వాత వరుసగా ఎనిమిదిమంది మా ఇంట్లోకి వచ్చారు, చూడబోతుంటే చూడబోతుంటే వాళ్ళు పెద్దమనుషుల్లాగా కనబడుతున్నారు ఎందుకబ్బా వీళ్ళు మా ఇంటికి వొస్తున్నారు. అని ఆలోచించగా వొకటిమాత్రం నా మస్తిష్కంలో మెదలాడ సాగింది, తాగుబోతుగానున్న నా తండ్రిదగ్గర మొత్తం జీత పైసలివ్వటం లేదని. ఏమైనా పంచాయితీ జరిపిస్తాడేమో! అని అనుకున్నాను....

అర్ధగంట భారంగానే గడిచి పోయింది, నే ననుకున్నది అక్షరాల నిజమయింది కూడాను పెద్దమనుషుల ఎదుట కూర్చొనున్నాడు హుస్సేన్ అనే మరొక్క పెద్దమనిషి, నేనుకూర్చున్నాను "నేను పెంచి పెద్దచేసినదానికిగను, వాని చదువు ఖర్చులు మొత్తం 2 వేల రూపాయలు యివ్వమనండి- నాకూ-వానికి ఏలాంటి సంబంధం లేదని యీ తెల్ల కాగితంమీద, వ్రాసి యిస్తాను" అన్న తండ్రిమాటతో అంతస్థు పోయిందా, ఆస్థి మొదలైన సుడిగుండాల్లో దిక్కూ మొక్కూ లేకుండ తిరిగే కెరటం? నాలో ఒక్కసారి ఏదో తెలియని విచారం. నిర్లప్తత. ఉదాసీనత ఆవేశన, అసహానం ఆరాటం

(తరువాయి 18వ పుటలో)

# నేనెందుకు వ్రాస్తున్నాను

(8వ పుట నుండి)

ఇంకా మాటల్లో వివరించలేని విరుద్ధ భావాలు కలిగాయి, పరిసర ప్రపంచం ఒక నిశ్శబ్దమైన శ్మశానంగాం మారిపోయి చిట్టూ అంధకారం వ్యాపిస్తే శ్మశానములో ఆ అంధకారంలో, కట్టబడిన గోరీలమీద విశ్రాంతి తీసుకోవాలనిపించింది దూరంగా ఎక్కడికోపారిపోయి ఆకాశంలో మినుకు మినుకుమనే నక్షత్రాలను చూస్తూ. ఆ నక్షత్రాలలో ఐక్యం అయిపోవాలనిపించింది. దోసిలినిండా నీళ్ళు తీసుకొని, కసిగా క్రిందకు విసురుతూ, డబ్బుఅనే వలయంతో చిక్కిన విషపు పురుగులని గట్టిగా అరచి, ఆకలితో అక్కడే మాడిపోవాలనిపించింది. నిర్జీవమైన ఉద్రేకంలోకి పోయి వెక్కి వెక్కి ఏడ్చి పిచ్చిగా బిగ్గరగా నాకు వచ్చిన భాషలన్నిటిలోను, కన్నబిడ్డకు కన్న తండ్రి కసాయి వాడిలాగా, 2 వేల రూ॥ కోరటం ఎవరైనా కనీ వినీ ఎరుగుదురా? అని అరవాలనిపించింది.

మనస్సు భారంగా మూల్గింది. తండ్రి అన్న రెండక్షరాలు నన్ను కాటువేసిన రెండు కాలసర్పాలులాగా కనపడసాగింది. పెద్దమనుషులు. ఏదోవాళ్ల పరిధిలోనే వాళ్ళు మాట్లాడుకపోతున్నారు కన్నబిడ్డను, కన్న తండ్రిఖరీదు కట్టి 2 వేల రూ॥ అడుగుట తప్పని, ఏ మానవత్వంగల మనిషిఅయినాఅతన్ని సముదాయించారా? లేదు? తండ్రి అన్నతన్ని, ఆదర్శకుడని ఉన్నత శిఖరాల్లో నిలబెట్టేశారు. వచ్చిన పెద్దమనుషులు. జీవితంలో ఏ కన్నబిడ్డయిన మనస్ఫూర్తిగా గౌరవించే గౌరవం, ఆత్మీయత అనురాగం, నాను డి శిరసు తెగిన పక్షిలా కొట్టుకో సాగింది.

అసాడలా నాకూ-పెద్దమనుషులకు రెండు గంటలపరబా పంచాయితి జరిగిందికాని, ఏమీదీ నానుండి ఖచ్చితంగా తీర్మానించుకో లేక, చివరకు కల్తిపోట్లు ఐనా కాస్త నెత్తురుచుక్క కనపడని ముఖాలతో బయటికి వెళ్ళిపోయారు

స్థిమితం లేని మనస్సుతో పచ్చగా పదిమందిలో నవ్వుతూ నవ్విస్తూ, ఆ యింటిలో, వుండలేక పోయానుఅంతే ఎలాగో మూడు మాసాలు గడిచిపోయింది. నా బ్రతుకు ఆ పావ కూపంలో! తర్వాత ఆనాటి నుండి వేరైపోయాను. జన్మం యిచ్చిన కన్నతండ్రి నన్ను ఖరీదు కట్టినప్పుడు నేనెవరికోసం బ్రతకాలి? అలా బ్రతికేమాత్రం సుఖం ఏమిటి? జీవచ్ఛవంలా బ్రతకటం నిస్సార్థమయిన బ్రతుకుక్కాడ, అన్నదమ్ములతో మాటల్లేవు, స్నేహంలేదు పరువూలేదు ఆదర్శంలేదు. అనుభవం లేదు ప్రేమ చూపాల్సినవారు పెదవినందు విషపుకోరలుంచుకున్నారు అప్యాయత చూపాల్సినవారు అధఃపాతాళ లోకానికి తొక్కేయాలని చూసారు రక్తం సంబధంవున్న వాళ్ళు రాళ్ళతో కొట్టినన్ను చంపాలనుకున్నారు. ఎవరున్నారీలోకంలో 'నా' అన్నవాళ్ళు చెప్పుకోటానికి ఎంతకాలం యిలా మోడుబారిపోయిన జీవితంలో గడపాలి కంటికిరెప్పగా, నా వేదన తీరని ఆవేదన, నన్ను అనంత దూరంలోని అంధకారంలో తోసేస్తున్నప్పుడు నేనెలా మనిషిగా, మనస్సున్న మనిషిగా ఈ మనుగడలో బ్రతకగలను. అది ఎలా సాధ్యం? అన్న ఆలోచన పిశాచ రూపుగాదాల్చి నాలో కలిసిపోయింది రోజురోజుకు బక్కచిక్కిపో సాగాను.

ఆత్మ హత్యచేసుకోవాలని కూడఎన్నో మార్లు ప్రయత్నించినా ఏమెవరో ఒకరు వచ్చి నన్ను తిరిగి మానవజన్మమన్నది, మనిషికి వుందో లేదో, ఉన్నన్నాళ్ళు బ్రతికిపో! ఈ పాడులోకంలో "అని వోదార్చి వెళ్ళి పోతున్నారు. జీవితంలో వొంటరిగా, సంఘానికి విరుద్ధంగా, నడచుకోలేక, అటు జీవితాన్ని మధురంగా చేసుకోలేక, మాటలు లేని శిలలా, బ్రతకాల్సి వొచ్చినందుకు నేనెంతగానో కుమిలిపోతున్నానో ఏమే పాటీ మనిషి అయినా, యిది తెలుసుకోటానికి, ఎవరైనా ప్రయత్నించిన వారున్నారా?

తోడూ-నీడగా నా జీవితంలో వస్తానన్న ఎందరో పడుచు పిల్లలను, కూడ నేను పలకరించలేదు వాళ్ల ప్రేమలను తృణీకరించి నా జీవితాన్ని లానరకం చేసుకోవాల్సి వచ్చింది.

ఏ పడుచు పిల్లఅయినా, నన్నెందుకు ప్రేమించలేదు, అని నన్ను నిలదీసి అడిగితే, నాకు తెలిసిందల్లా యిదే జవాబు. "నాకు జీవితంమీద ఆశలేనప్పుడు, నా జీవితానికి పునాదిఎలా ఏర్పరుచుకుంటాను. నేను భూదేవికి బరువని. పాపం చేశానని. నేను ఏడుస్తుంటునప్పుడు. వేరొక ప్రాణ్ని అందులో పాలు పంచుకో మనడం. పరిష్కారం, పరిష్కరించబడదు. ఇంకా అది పరిపూర్ణత చెందదుకూడాను "

చాలా రోజులకు నేనే అర్ధం కాకుండా నాకెవ్వరూ అర్ధం కాకుండా నే, జరిగిపోయింది అర్ధంకాని రోజుల్లో, ఏంతో ఆవేదన అనుభవించే వాడిని. కష్టపడుతుంటే సుఖపడాలని కోరుకుంటాం, కాని నా సుఖానికి చేరువయిన తరువాత కూడ ఆ కష్టాలనీడ మనకు అంటుకుని వుంది. ఆనందిస్తున్న ఘడి

[తరువాయి 17వ పుటలో]

# నేనెందుకు వ్రాస్తున్నాను

(18వ పుట నుండి)

యలో దొప్పి గుర్తుకువస్తూనే వుంటుంది అప్పుడే సుఖంపట్ల నిర్లిప్తత యేర్పడుతోంది.

ఇదే నా పాతజీవిత వృత్తాంతం నాలో, నా బాధలు వేదనలు ఎక్కువవుతున్నాకొద్దీ నాకు తెలియకనే, నా బాధల అభివృద్ధిలా నాలో కవిత్వమను వృక్షం చిగురులు వేయసాగింది

ఆనాటినుండి నేను కథలు ఎకువ వ్రాయసాగాను. ఎన్నో పత్రిక వాళ్ళు ఆహ్వానాలు పంపారు కథలు పంపమని తప్పకుండ మీరుపై కివస్తారు. ఇప్పుడు (అంటే నా బాధలు నాలో స్థిరంగా నాటుకు పోయిన తర్వాత) మీ కథల్లో టెక్నిక్ బాగావుందండి! కథకి కాళ్ళువున్నాయ్ కాళ్ళున్నకథ కథమాత్రం నడుస్తుంది. ఇంకా మీ కథలో మరెన్నో చెప్పాల్సిన విశేషాలున్నవి" అని ఎందరో పేరుబడిన రచయితలు, పాఠకులు, నాకు వుత్తరాలు వ్రాస్తున్నారు. యిప్పటికీ...


జాతి జాగృతికి
జీవన సాఫల్యానికి

**ఉజ్జీవన**

(మానవాభ్యుదయ పరమైన)
మాసపత్రిక
చదవండి, చదివించండి
సంవత్సరచందా : రు 10 లు
విడిపత్రిక ఒక రూపాయి
వివరములకు :
ఉజ్జీవన, 79 మెహిదీపట్నం
హైదరాబాదు-28


ఒక్కొక్కప్పుడు నా బుర్రలో నేనెలా రచయిత నయ్యానని' క్వొశ్చన్ మార్కు యేర్పడుతున్నప్పుడల్లా, నా పాతజీవితం నాకు గుర్తువొస్తుంటుంది.

పాఠకులకు చిన్నమనవి :

ఈ కథ రాసిన రచయితను దూషించ గలస్తే దూషించండి. పర్లేదు. కానీ, ఖరీదు కట్టి రెండువేల రూ॥ యివ్వాల్సిందన్న కిన్నబిడ్డమాత్రం నేనని భావించండి. అనుక్షణం నన్ను ఆ జ్ఞాపకాలు యింకా తి టున్నాయి. అందుకే కథలువ్రాస్తూ బాధగా జీవిస్తూ వున్నాను...

అయిపోయింది

# త్రిదశలు

—తేల్కర్ శంకరరావు

సూరీడు కను విప్పాడు
పక్షులు కిలకిలలు పాడుతున్నాయ్
ఆలమంద లాయనకు ధూప మిస్తున్నాయ్
అలకాపర్లు వంది మాగధులయ్యారు

సూరీడు కనుఎర్ర జేసాడు
పచ్చని పైర్లు గులాముల్లా సలాములు చేస్తున్నాయ్
జీవాలు నీటికై తహ తహలాడుతున్నాయ్
పక్షులు గూండ్లలో ఒదిగి కూర్చున్నాయ్

సూరీడు కన్ను మూసాడు
సంధ్య కన్నీరు మున్నీరు లయ్యాయి
ఏడ్చి ఏడ్చి అకాశ మెట్టు బారింది
ప్రకృతి స్తబ్ధమై పోయింది.

# కథ పేరేమిటి?

(4వ పుట నుండి)

ఎవ్వరి, ద్వారారా యీడియట్-అరిచినట్...

అ ఆడియట్‌ను నేనే తాపీగా మధు.

...కొన్నాళ్ళకు యిద్దరికి పెళ్ళయింది.

అన్నా చెల్లిసంబంధం గప్ చిప్ గా పెళ్ళిసంబంధం అయింది అబ్బాయి పుట్టాడు.

★ ★ ★

యిదీ ముగింపు - రచయిత వాణి

కొత్తదనం అర్థంకాక ఏ య్! వోయ్! హోయ్! పాఠకుడు గంగ వెర్రు లెత్తాడు. యిదేంటి యిదేంటి గంతులేశాడు.

రచయిత అన్నాడు...

పార్కు సంఘటన ఏం చేద్దాం మరి అదింతే లేకుంటే చెప్పు ఏ సంఘటనకీ నష్టం వాటిల్లకుండా ఔచిత్యంగల ముగింపేం చేద్దాం!

22-4-72

కథపేరు........................

నిర్ణయించిన వారి పేరు.........

చిరునామా ....................

